

యలమందలో నిర్మాణం నిలిచిపోయిన కళ్యాణ మండపం



యలమందలో నిలిచిపోయిన ఏడు కొండలు ఇంటి నిర్మాణం

దివ్యాంగులకు ఊరట

- యథావిధిగానే పింఛన్ల పంపిణీ
- రద్దు చేసిన 10,279 బాధితులకు తీపికబురు
- అప్పీలు చేసుకున్నా.. చేసుకోకున్నా కొనసాగింపు



దివ్యాంగుల పింఛన్‌దారుల్లో అనర్హుల ఏరివేతకు ప్రభుత్వం ప్రయత్నిం చగా అధికారుల నిర్లక్ష్యం అర్హుల పాలిట శాపంలా మారింది. గుంటూరు, బాపట్ల, పల్నా డు జిల్లాల పరిధిలో 10,279 మంది దివ్యాం గులను అనర్హులుగా అధికారులు గుర్తించా రు. దీంతో వీరికి సెప్టెంబరు నుంచి పింఛన్ రద్దు చేయాలని ప్రభు త్వం ఆదేశించిం ది. దీంతో తమకు పింఛన్ అందదని దివ్యాంగులు ఆందోళన లో ఉన్నారు. అయితే అనర్హుల కంటే అత్యధికంగా అర్హులు పింఛన్ల రద్దు అయిన జాబితాలో ఉన్నారని ప్రభుత్వం గుర్తిం చింది. దీంతో తమ అర్హతను నిరూపించుకునే అవ కాశం ఇవ్వడంతో పాటు యథావిధిగా పింఛన్లను పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించింది. దీంతో పింఛన్‌దారుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి.

గుంటూరు, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగుల పింఛన్ల తొలగింపు విషయంలో ప్రభుత్వం ఒక అడుగు వెనక్కివేసింది. అనర్హతబారిన పడినవారికి తిరిగి అప్పీలు చేసుకునేందుకు గడువు ఉన్న నేపథ్యంలో సెప్టెంబరులో ఇచ్చే పింఛను పాత పద్ధతిలోనే ఇచ్చేందుకు సిద్ధమైంది. దీంతో అనర్హతబారిన పడిన దివ్యాంగులకు ఈ నెల ఊరట లభించింది. గత వైసీపీ ప్రభుత్వంలో దివ్యాం గుల పింఛన్ల జాబితాలో అనేకమంది అనర్హులు అక్రమంగా చొరబడ్డారు. వారిని వడపోయగా గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో 10,279 మంది అనర్హులని తేలింది. మరికొంత మంది వైకల్య శాతం తక్కువగా నమోదు కావడం తో వారిని రూ.15 వేల నుంచి 6 వేల పింఛను జాబితాలో వేసింది. మరికొందరు అనర్హులైన (మిగతా 6వ పేజీలో)

పాత జాబితా ప్రకారమే పంపిణీ



పాత జాబితా ప్రకారమే సెప్టెంబ రులో పింఛను అందజేస్తాం. పింఛన్లు రద్దయిన వారికి కూడా ఈ నెల పిం ఛన్లు ఇస్తున్నాం. అప్పీలు చేసుకునేం దుకు గడువు ఉండడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. పాత జాబి తా ప్రకారం ఎంతయితే పింఛను వచ్చిందో.. ఈ నెల కూ డా అంతే పింఛను వస్తుంది. ఎవరూ ఆందోళన పడవద్దు.

- విజయలక్ష్మి, పీడీ, డీఆర్డీఏ గుంటూరు

అమలు కాని సీఎం హామీలు

- 8 నెలలుగా అధికారుల నిర్లక్ష్యం
- ఎదురు చూపుల్లో యలమంద వాసులు

గత ఏడాది డిసెంబరు 31న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నరసరావుపేట మండలం యలమంద గ్రామంలో పర్యటించి పలు హామీలు ఇచ్చారు. అయితే 8 నెలలు గడిచినా ఆయా హామీలు ఇప్పటి వరకు అమలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహి స్తున్నారు. సీఎం హామీ ఇస్తే అమలు చేయలా అన్న రీతిగా అధికార యంత్రాంగం వ్యవహరిస్తోందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీంతో సీఎం ఇచ్చిన హామీల అమలుపై ప్రజల్లో నమ్మకం సన్న గిల్లుతోంది. సీఎం ఇచ్చిన హామీలు కూడా అమలు కాలేదంటూ గ్రామస్తులు పెదవి విరుస్తున్నారు.





శారమ్మ కుటుంబంతో మాట్లాడుతూ.. (పాత చిత్రం), ఏడుకొండలు ఇంట్లో కాఫీ తయారు చేస్తున్న చంద్రబాబు (పాత చిత్రం)

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

రాష్ట్రంలో చాలాచోట్ల పర్యటనల్లో చంద్రబాబు ఇచ్చిన హామీలు ఆగమేఘాల మీద అమలవుతున్నా.. ఇప్పటికీ యలమందవాసులు ఎదురు చూపుల్లోనే ఉన్నారు. సామా జిక పింఛన్ల పం పిణీ సందర్భంగా డిసెంబరు 31న సీఎం చంద్ర బాబు యలమందలో పర్యటించారు. గ్రామా నికి చెందిన తలారి శారమ్మ, వుల్లంగుల ఏడుకొండలు ఇళ్లకు వెళ్లి స్వయంగా వారికి ముఖ్య మంత్రి పింఛన్ సొమ్మును అందజేశారు. కుటుంబ పరిస్థితుల గురించి తెలుసుకు న్నారు. ఇల్లు నిర్మించుకున్నామని రూ.40 వేల బిల్లు బకా యి ఉందని శారమ్మ తెలపగా బకాయి చెల్లించా లని సీఎం ఆదేశించారు. సెల్‌షాపులో పనిచేస్తున్నాను, షాపు పెట్టుకునేందుకు ఆర్థిక సాయం కావాలని ఆమె కుమారు డు నాగరాజు కోరగా ఎస్సీ కార్పొరేషన్ నుంచి రూ.3 లక్షల రుణాన్ని రూ.లక్ష రాయితీతో మంజూరు చేయాలని ఆదేశిం చారు. డాక్టర్ చదవాలని ఉందని శారమ్మ కుమార్తె కృష్ణ వేణి చంద్రబాబుకు తెలిపింది. నీట్ కోచింగ్ ఇచ్చించాలని అధికారులకు సూచించారు. ఇంటికి సోలార్ విద్యుత్ ఉచి తంగా ఏర్పాటు చేస్తారని శారమ్మకు హామీ ఇచ్చారు. చంద్రబాబు హామీతో తమ (మిగతా 6వ పేజీలో)



వేదికను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే యరపతినేని, పార్టీ శ్రేణులు, అధికారులు

స్త్రీశక్తి సభకు సిద్ధం

పిడుగురాళ్లలో నేడు 30 వేలమందితో విజయోత్సవం

పిడుగురాళ్ల, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని జానపాడు రోడ్డులో సోమవారం సాయంత్రం 4 గంటలకు నిర్వహించనున్న స్త్రీశక్తి విజయోత్సవ సభకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ గ్రామాల నుంచి సుమారు 30 వేల మందికి పైగా తరలిరానున్న మహిళలతో సభ ఏర్పాటు చేశారు. ఎన్నికలకు ముం దు టీడీపీ యువనేత నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాద యాత్ర సభ జరిగిన ప్రదేశంలోనే స్త్రీ శక్తి మహాసభకు ఎమ్మెల్యే యర పతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. సభా వేదిక, బారి కేడ్లు, మహిళలు కూర్చునేందుకు వీలుగా కుర్చీలు, రాకపోకలకు అంతరాయం కలగకుండా ఏర్పాట్లు చేశారు. సభావేదికను ఆదివారం సాయంత్రం డీఎస్పీ జగదీష్, పట్టణ సీఐ వెంకట్రావు, యువ నాయకుడు నిఖిల్, పలువురు కూటమి నేతలతో కలిసి యరపతినేని పరిశీలించారు. రాష్ట్ర హోంమంత్రి అనిత రానున్న నేపథ్యంలో పోలీసుశాఖ ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసింది. స్థానిక ఆర్అండ్‌బి బంగ్లా నుంచి జానపాడు రోడ్డులోని సభావేదిక వరకు భారీ ర్యాలీ జరగనున్నది.

అన్నిరంగాల్లోనూ.. స్మార్ట్

- కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్
- మనోహర్‌తో కలిసి తెనాలిలో రేషన్ కార్డుల పంపిణీ

దేశంలోకెల్లా ఏపీలో అత్యధిక సంక్షేమం

తెనాలి అర్బన్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రం అ న్ని రంగాల్లో స్మార్ట్ కాబోతుందని కేంద్ర సహాయ మం త్రి పెమ్మసాని చం ద్రశేఖర్ తెలిపారు. పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహ ర్, ఎమ్మెల్సీ ఆలపాటి రా జేంద్రప్రసాద్‌తో కలిసి తెనా లిలో పెమ్మసాని స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చు ట్టారు. పట్టణంలోని పినపాడు, రూరల్ మండలంలోని కఠెవరం, నందివెలుగు గ్రామాల్లో స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసు కుని ప్రజలకు మేలు కలిగేలా మంత్రి మనోహర్ పౌరస రఫరాల శాఖను తీర్చిదిద్దుతున్నారని చెప్పారు. దేశంలో అత్యధిక సంక్షేమ పథకాలను అందిస్తున్నది మన రాష్ట్రమేనని చెప్పారు. రూ.కోట్లు భారం ప డుతున్నా ఎలాంటి లోటు రానివ్వకుండా ముఖ్యమంత్రి చంద్రబాబునా యుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ కృషి చేస్తున్నారన్నారు. ఐదేళ్ల పాటు అధ్వాన రోడ్లపై అగచాట్లు పడిన ప్రజలు ప్రస్తుతం సుఖంగా ప్రయాణం చేస్తున్నారని తెలిపారు. మంత్రి లోకేశ్ ఆధ్వర్యంలో రాష్ట్రాని కి కంపెనీలు, పరిశ్రమలు తరలి వస్తున్నాయని, యువతకు వేలాది ఉద్యోగాలు లభిస్తాయన్నారు. మంత్రి మనోహర్ మాట్లాడు తూ గత ప్రభుత్వం వ్యవస్థల ను నిర్వీర్యం చేసిందని, కూట మి ప్రభుత్వం చక్కదిద్దడమే ధ్యేయంగా ముందుకు వెళ్త ుదన్నారు. ఆర్థిక ఇబ్బందు లు పక్కనపెట్టి సూపర్ సిక్స్ అమలు చేస్తుంద న్నారు. నెలలో అన్ని రోజులు రేషన్ షాపు లు అందుబాటులో ఉంచుతామన్నారు. వైసీపీ నేతలు చే స్తున్న దుష్ప్రచారాల్ని నమ్మవద్దని కోరారు. ఎమ్మెల్సీ ఆలపాటి మాట్లాడుతూ నిజాయితీ లేని గత ప్రభు త్వం రాష్ట్రాన్ని అధోగతిపాలు చేసికూటమి పాలన పై దుమ్మెత్తి పోస్తుందని విమర్శించారు. సబ్ కలె క్టర్ సంజనాసింహా, తహసీల్దార్ కేవీ గోపాల కృష్ణ, కూటమి నాయకులు, కా ర్యకర్తలు పాల్గొన్నా రు.



స్మార్ట్ రేషన్‌కార్డులు అందజేస్తున్న కేంద్ర, రాష్ట్ర మంత్రులు పెమ్మసాని, నాదెండ్ల మనోహర్ , ఎమ్మెల్సీ ఆలపాటి రాజా

అడవులు జీవన విధానంలో అంతర్భాగం

- ఎమ్మెల్యే అరవిందబాబు

కోటప్పకొండ (నరసరావుపేట రూరల్) ఆగస్టు 31 (ఆంధ్ర జ్యోతి): అడవులు జీవన విధానంలో అంతర్భాగమే నని, వాటి ని కాపాడుకోవడం మనందరి బాధ్యతని నరసరావుపేట ఎమ్మె ల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పేర్కొన్నారు. ప్రకృతి పరిర క్షణలో భాగంగా సేవ్ ఎర్త్ -సేవ్ లైఫ్ సంస్థ ఆధ్వర్యంలో కోటప్ప కొండపై సీతాఫల విత్తన బంతులను ఆదివారం వెదజల్లారు. ఈ కార్యక్రమం వన్యప్రాణులు ఆహార అవసరాలను తీర్చడానికి ఉద్దేశిం చినట్లు సంస్థ స్థాపకుడు డాక్టర్ నాగిరెడ్డి గోగుల్ తెలిపారు. కోటప్ప కొండ ఆలయ ఈఓ చంద్రశేఖర్, డాక్టర్ ప్రకృతి ప్రకాష్ పాల్గొన్నారు.



విత్తన బంతులు విసురుతున్న ఎమ్మెల్యే అరవిందబాబు

ఆ చూద్దాంలే

- ఈపీటీఎస్‌లో వెనుకబడిన పల్నాడు
- సమీక్షించాలని కలెక్టర్లకు ప్రభుత్వ ఆదేశాలు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

ఎలక్ట్రానిక్ పెర్‌ఫార్మెన్స్ ట్రాకింగ్ సిస్టమ్ (ఈపీటీఎస్)లో గుంటూరు జిల్లా రాష్ట్రంలోని మొదటి జిల్లాల్లో ఒకటిగా ఉండేందుకు ప్రయ త్నిస్తుండగా పల్నాడు, బాపట్ల జిల్లాలు మా త్రం ఏమాత్రం పోటీ పడటం లేదు. దీంతో ప్రభుత్వం నుంచి ఆయా జిల్లాల అధికారులకు ఈపీటీఎస్ విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టాల ని ఆదేశాలు జారీ అయ్యాయి. ప్రభుత్వ జీవో లు మొదలు అన్ని రకాల డాక్యుమెంట్లు ఎప్ప టికప్పుడు ఎలక్ట్రానిక్ పెర్‌ఫార్మెన్స్ ట్రాకింగ్ సిస్టమ్(ఈపీటీఎస్)లో అప్‌లోడింగ్ చేయాలి.. విధి నిర్వహణలో ఉద్యోగులకు ఈపీటీఎస్ ఎంతో ఉపయోగకరం. అయితే పల్నాడు, బాపట్ల జిల్లాల్లో ఆయా జీవోలు, డాక్యుమెంట్ల అప్‌లోడింగ్‌లో తాత్సారం నెల కొంది. తాజాగా ప్రభుత్వం విడు దల చేసిన జాబి తాలో పల్నా డు జిల్లా 20, బాపట్ల జిల్లా 21వ స్థానం లో ఉన్నాయి. గుడ్ గవర్నెన్స్‌కు ఈపీ టీఎస్ ఎంత గానో ఉపయో గపడు తుందని ఆలోచన చేసి దీనిని ప్రవేశ పెట్టినా బాపట్ల జిల్లాలో మరీ తక్కువగా 5248 డాక్యుమెంట్స్‌ని ఈపీటీఎస్‌లో నిక్షిప్తం చేశారు. అదే పల్నాడు జిల్లాకు వచ్చే సరికి అన్ని కలిపి కూడా కేవలం 8598 డాక్యు మెంట్‌లు మాత్రమే అప్‌లోడింగ్ చేశారు. దీనివల్ల అయా జిల్లాల ఉద్యోగులు గుడ్ గవ ర్నెన్స్‌లో వెనుకబడిపోయే అవకాశం ఉన్నది. ఈ నేపథ్యంలో కలెక్టర్లు దృష్టి పెట్టాలని ప్రభు త్వం ఆదేశించింది. గుంటూరు జిల్లాలో ఇప్పటి వరకు 39,349 డాక్యుమెంట్లను అధికారులు ఈపీటీఎస్‌లో అప్‌లోడింగ్ చేశారు. వాటిల్లో జీవోలు 1369, మెమోలు 800, సర్క్యులర్లు 1291, నోటిఫికేషన్లు 125, లేఖలు 14975, చట్టా లు, నిబంధనలు, క్రమబద్ధీకరణలు 247, విధా న పరమైన పత్రాలు 555, తీర్మానాలు 73, ఆడిట్ రిపోర్టులు 281, తీర్పులు 181, ప్రొసీ డింగ్స్ 15838, ఇతరత్రా 3614 ఉన్నాయి.



మాచర్ల : కుడి కాలువలో వినాయకుని విగ్రహం నిమజ్జనం





కోలాహలంగా.. నిమజ్జనోత్సవాలు

జై బోలో గణేష్ మహరాజ్.. గణపతిబప్పా మోరియా.. అంటూ ఆదివారం గణనాథుల నిమజ్జనోత్సవాలు కోలాహలంగా జరిగాయి. వివిధ కూడళ్లలో ఏర్పాటు చేసిన మండపాల్లో ఐదు రోజులుగా పూజలు అందుకున్న గణపతులను భక్తులు భక్తిశ్రద్ధల మధ్య గంగమ్మఒడికి చేర్చారు. ఆదివారం పెద్దఎత్తున పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానాలు చేశారు. పెద్దసంఖ్యలో తరలివచ్చిన భక్తులు జయజయధ్వానాల మధ్య గణనాథులను ప్రత్యేక వాహనాల్లో గ్రామోత్సవం నిర్వహించారు. యువత, చిన్నారులు టపాకాయలు కాలుస్తూ, రంగులు చల్లుకుంటూ, డప్పు వాయిద్యాల మధ్య నృత్యాలు చేస్తూ సందడి చేస్తూ విఘ్నేశ్వరుడ్ని సాగనంపారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పర్యవేక్షించారు.



అమరావతి వద్ద నిమజ్జనానికి బారులు తీరిన గణనాథులు





ఎక్స్‌కవేటర్‌తో గణనాథుడిని పడవలోకి ఎక్కిస్తూ..

రాష్ట్ర స్థాయి క్యారమ్స్‌లో వైజాగ్ క్రీడాకారుల సత్తా

● పురుషుల, మహిళల విభాగంలో ప్రథమ బహుమతులు

చిలకలూరిపేట, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): స్థానిక సీఆర్ క్లబ్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్యారమ్స్ పోటీలలో వైజాగ్ క్రీడాకారులు సత్తా చాటారు. పురుషులకు, మహిళలకు వేరు వేరుగా నాకౌట్ పద్ధతిలో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో పురుషుల, మహిళల విభాగాల్లో విశాఖపట్టణానికే చెందిన సీహెచ్. జనార్ధన్‌రెడ్డి, ఎ. భవాని ప్రథమ బహుమతులు అందుకున్నారు. పురుషుల విభాగంలో ఎన్ వెంకయ్య (నెల్లూరు) ద్వితీయ బహుమతి పొందగా, జి. జయకుమార్ (గుంటూరు) తృతీయ, బి. పవనకుమార్ (అనంతపురం) నాలుగో బహుమతిని అందుకున్నారు.



పురుషుల విభాగంలో ప్రథమ బహుమతి అందుకుంటున్న సీహెచ్ జనార్ధనరెడ్డి (వైజాగ్)

మహిళల విభాగంలో ఎల్ హరిప్రియ (విశాఖపట్నం) ద్వితీయ, డాక్టర్ ఎంఎస్‌కే హారిక (విశాఖపట్నం) తృతీయ, ఎస్‌కే హుస్నా సమీరా (విశాఖపట్నం) నాలుగో బహుమతిని అందుకున్నారు. ఆదివారం ముగింపు సభలో విజేతలకు సీఆర్ క్లబ్ ఉపాధ్యక్షుడు చెరుకూరి కాంతయ్య, కార్యదర్శి పావులూరి శ్రీనివాసరావు, కోశాధికారి మక్కెన నరసింహారావు బహుమతి ప్రదానం చేశారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన 170 మంది క్రీడాకారులు పోటీలలో పాల్గొన్నారు. రాష్ట్ర క్యారమ్ సంఘం ప్రధానకార్యదర్శి షేక్ అబ్దుక్ జలీల్, టోర్నమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్ వి రమణమూర్తి, అబ్జర్వర్ గద్దె వేణు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మాల్దీవులు వెళ్ళడానికి రూ.లక్ష ఆర్థిక సహాయం

రాష్ట్రస్థాయి క్యారమ్స్ పోటీలలో ప్రథమ స్థానంలో గెలుపొందిన జనార్ధన్ రెడ్డికి క్యారమ్ ప్రపంచ కప్ పోటీలలో పాల్గొనేందుకు మాల్దీవులు వెళ్ళడానికి రూ. లక్ష ఆర్థిక సహాయాన్ని సీఆర్ క్లబ్ తరపున క్లబ్ కార్యదర్శి పావులూరి శ్రీనివాసరావు అందచేశారు.

దివ్యాంగులకు ఊరట

(5వ పేజీ తరువాయి)

వయోవృద్ధులను సాధారణ పింఛను జాబితాలో వేసింది. అయితే ఈ జాబితాలో అనర్హులతోపాటు కొందరు అర్హులు కూడా పింఛను కోల్పోయారు. ఈ నేపథ్యంలో దివ్యాంగుల్లో కలవరం మొదలైంది. అధికారుల వద్దకు పరుగులు పెట్టారు. దీంతో ప్రభుత్వం వారికి తిరిగి అప్పీలు చేసుకునే అవకాశం కల్పించింది. వారి వైకల్య స్థాయిని పునః పరిశీలించేందుకు మరోమారు అప్పీలు చేసుకునే సదుపాయం కల్పించింది. దీంతో పెద్దసంఖ్యలో అభ్యర్థనలు వచ్చాయి. అప్పీలు చేసుకునేందుకు గడువు కూడా ఉండడంతో పాత పద్ధతిలోనే పింఛను ఇచ్చేందుకు నిర్ణయించింది. బాధితులు అప్పీలు చేసుకున్నా, చేసుకోకున్నా వారికి యథావిధిగా పింఛన్లను కొనసాగించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. పింఛన్లు తొలగిస్తూ విడుదల చేసిన కొత్త జాబితాపై ఆందోళనలు వెల్లువెత్తడంతో పాత జాబితా మేరకే పింఛన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆ మేరకు పాత జాబితాను తిరిగి విడుదల చేయడంతోపాటు, ఆ జాబితాకు అను గుణంగా నగదును బ్యాంకు ఖాతాల్లో జమ చేసింది. గతంలో మాదిరిగానే లబ్ధిదారులు రూ.15 వేలు, రూ.6వేలు చొప్పున పింఛన్లు అందుకోనున్నారు. ఇస్తున్నారు. తాజాగా పేర్లు తొలగించిన 10,279 మందికి కూడా అదే పద్ధతిలో పింఛన్లు అందించాలని ఆయా జిల్లా అధికారులను ప్రభుత్వం ఆదేశించింది.



ప్రాజెక్టు 26 క్రస్ట్‌గేట్ల ద్వారా నీటి విడుదల

సాగర్‌కు కొనసాగుతున్న వరద ఉధృతి

విజయపురిసౌత్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ జలాశయానికి శ్రీశైలం నుంచి వరద ప్రవాహం కొనసాగుతుండడంతో ఆదివారం ప్రాజెక్ట్ అధికారులు 26 క్రస్ట్‌గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేశారు. సాగర్ జలాశయం నీటిమట్టం 586.70 అడుగులు ఉంది. ఇది 303.94 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 9,019 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తుండగా, ఎడమ కాలువ ద్వారా 5,156 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 33,130 క్యూసెక్కులన విడుదల చేస్తుండగా 22 క్రస్ట్‌గేట్లను 5 అడుగులు, 4 గేట్లను 10 అడుగుల మేర ఎత్తి 2,56,746 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1200, ఎల్ఎల్‌సీ ద్వారా 300 క్యూసెక్కులు మొత్తంగా 3,05,551 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి ఇన్‌ఫ్లోగా 3,41,558 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

పశ్చిమడెల్టాకు 6500 క్యూసెక్కుల నీరు

దుగ్గిరాల, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): విజయవాడ ప్రకాశం బ్యారేజి నుంచి పశ్చిమడెల్టాకు 6500 క్యూసెక్కునీరు ఆదివారం విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం బ్యారేజి వద్ద 12 అడుగుల నీటిమట్టం ఉండగా దిగువకు 2,33,975 క్యూసెక్కులనీరు విడుదల చేస్తున్నారు. దుగ్గిరాల సబ్‌డివిజన్ నుంచి హైలెవెల్ ఛానల్‌కు 216 క్యూసెక్కులు, రేపల్లె కాల్వకు 1486 క్యూసెక్కులు, తూర్పుకాల్వకు 452 క్యూసెక్కులు, పశ్చిమకాల్వకు 208 క్యూసెక్కులు, నిజాంపట్నం కాల్వకు 413 క్యూసెక్కులు, కొమ్మమూరు కాల్వకు 2380 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

టెయిల్‌పాండ్ నుంచి 2,32,037 క్యూసెక్కుల నీటి విడుదల

రెంటచింతల, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): సత్రశాలలోని కృష్ణా నదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టెయిల్‌పాండ్ ప్రాజెక్టు నుంచి పులిచింత లకు 2,32,037 క్యూసెక్కుల నీటి విడుదల చేసినట్లు ఎస్ఈ కె.వెంకటరమణ, ఈఈలు సుబ్రహ్మణ్యం, నాగరాజు తెలిపారు. ప్రాజెక్టు 20 రేడియల్ క్రస్ట్ గేట్లకు గాను 9 గేట్లను 3 మీటర్ల మేర, 8 గేట్లను 2.5 మీటర్ల మేర ఎత్తి నీటిని విడుదల చేసినట్లు చెప్పారు. ఎగువన వున్న సాగర్ నుంచి 2,35,057 నీరు ప్రాజెక్టుకు వచ్చి చేరుతోందని, ప్రస్తుతం రిజర్వాయర్‌లో 74.60 మీటర్ల మేర నీరుండగా ఇది 6.625 టీఎంసీలకు సమానమని తెలిపారు. విద్యుదుత్పత్తిని నిలిపి వేసినట్లు వారు చెప్పారు.




టెయిల్‌పాండ్ నుంచి 17 క్రస్ట్ గేట్ల స్పిల్‌వే ద్వారా జాలువారుతున్న కృష్ణమ్మ

ప్రకాశం బ్యారేజి నుంచి దిగువకు వరద నీరు

2,10,700 క్యూసెక్కులు విడుదల

తాడేపల్లి టౌన్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల చేయడంతో ప్రకాశం బ్యారేజి వద్ద వరద ఉధృతి కొనసాగుతోంది. ఎగువన ఉన్న పులిచింతల ప్రాజెక్టుతో పాటు కీసర, మున్నేరు, వెలగలేరు, తదితర ప్రధాన వాగుల నుంచి ఆదివారం 2లక్షల 25 వేల 641 క్యూసెక్కుల వరదనీరు ఇన్‌ఫ్లోగా నమోదయినట్లు ఇరిగేషన్‌శాఖ జేఈ రాజేశ్ తెలిపారు. బ్యారేజి రిజర్వాయర్‌లో 12 అడుగుల నీటిమట్టం కొనసాగుతుం డగా దిగువకు 2 లక్షల 10 వేల 700 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు చెప్పారు. అలాగే తూర్పు డెల్టా కాలువకు 8 వేల 419 క్యూసెక్కులు, పశ్చిమ డెల్టాకు 6 వేల 522 క్యూసెక్కులు వదులుతున్నామని, గుంటూరు ఛానల్‌కు నీటి విడుదలను నిలిపివేశామని జేఈ రాజేశ్ తెలిపారు.



ప్రకాశం బ్యారేజి నుంచి దిగువకు విడుదలవుతున్న కృష్ణానది వరదనీరు

మహిళా సభల విజయవంతంలో యరపతినేని భేష్

● నాడు పసుపు కుంకుమ, సీమంతాలతో శ్రీకారం ● నేడు స్త్రీ శక్తి మహాసభ



పిడుగురాళ్ల, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): గురజాల నియోజకవర్గంలో మహిళామణులకు పెద్దపీట వేయటంలో యరపతినేని శ్రీనివాసరావు ఎప్పుడూ ముందుంటారు. మహిళలకు అన్నింటా ప్రాధాన్యం కల్పిస్తూ వారికి సముచిత స్థానం కల్పిస్తుంటారు. పార్టీ, తాను అధికారంలో ఉన్నా లేకున్నా మహిళలకు ఏ చిన్న ఆపద వచ్చినా వారిని తమ కుటుంబసభ్యులుగా భావించి నేనున్నానంటూ ఆదుకుంటారు. నియోజకవర్గంలోని మహిళలను తోబుట్టువులుగా తలచి 2014-19 మధ్యకాలంలో పసుపు కుంకుమ, సీమంతం, షష్ఠిపూర్తి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. గురజాల నియోజకవర్గం వ్యాప్తంగా సుమారు 30 వేల మంది మహిళలకు పసుపు కుంకుమ, 7 వేల మందికి షష్ఠిపూర్తి, మరో 7 వేల మందికి సీమంతం కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే తంగెడలోని 2 వేల మంది ముస్లిం మైనారిటీ అక్కాచెల్లెళ్లకు పసుపు కుంకుమ, సీమంతం కార్యక్రమంతో పాటు దళిత తేజంతో దళిత కాలనీలకు వెళ్లి నూతన వస్త్రాలను అందజేసి వేలాది మంది మనసుల్లో ఓ అన్నగా స్థానం సంపాదించుకున్నారు. ఆనాడు చేపట్టిన పసుపు కుంకుమ, సీమంతం, షష్ఠిపూర్తి కార్యక్రమాల వల్లే 2024 ఎన్నికలలో ఆయనకు అత్యధిక మెజారిటీ దక్కింది.

నేడు మహిళా మణులతో భారీ బహిరంగసభ

ఆనాడు వేలాది మందికి ఓ అన్నగా తోడుంటూ, ఆపదలో ఉన్న కుటుంబాలకు పెద్దదిక్కుగా మారిన ఎమ్మెల్యే యరపతినేని నేడు పిడుగురాళ్లలో 30 వేల మంది మహిళామణులతో స్త్రీ శక్తి పథకం విజయోత్సవ సభను జరపనున్నారు. పల్నాడు ప్రాంతంలో ఇప్పటి వరకు జరిగిన సభలకు భిన్నంగా అత్యధికంగా వేలాది సంఖ్యలో ప్రత్యేకంగా మహిళలతోనే ఈ సభ జరగనుంది. సభను విజయవంతం చేసేందుకు నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని పట్టణ, గ్రామాల నుంచి వేలాది సంఖ్యలో మహిళా మణులు ఈ సభకు తరలిరానున్నారు.

నాడు యరపతినేని పథకాలపై పార్టీలో చర్చ

2014-19 మధ్యకాలంలో ఎమ్మెల్యే యరపతినేని గురజాల నియోజకవర్గంలో మహిళల కోసం ప్రత్యేకంగా చేపట్టిన పసుపు కుంకుమ కార్యక్రమాలపై ఆనాడు టీడీపీ రాష్ట్ర పార్టీలో చర్చ జరిగింది. పసుపు కుంకుమ పథకం గురించి మీడియా ద్వారా, స్వయంగా సభకు హాజరైన నేతల ద్వారా తెలుసుకున్న చంద్రబాబు తర్వాత ప్రభుత్వ పథకంగా దాన్ని ప్రవేశపెట్టి మహిళలకు ఆర్థికంగా చేయూతనిచ్చారు.

నాగార్జున కొండపై పర్యాటకుల సందడి

● లాంచీ స్టేషన్ ఆదాయం రూ. 1,27,450



నాగార్జున కొండను సందర్శించి వస్తున్న పర్యాటకులు

విజయపురిసౌత్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జున కొండపై పర్యాటకుల సందడి నెలకొంది. ప్రాజెక్టు 26 గేట్ల ద్వారా నీరు విడుదల కావడం అలాగే ఆదివారం కావడంతో కొండపైకి పర్యాటకులు పోటెత్తారు. స్థానిక లాంచీ స్టేషన్ నుంచి నాగార్జున కొండకు శాంతిసిరి, నాగసిరి, అగస్త్యా లాంచీలలో చేరుకుని కొండపై గల మ్యూజియంలోని బుద్ధుని ప్రతిమలు, రాతి పనిముట్లు, మట్టికుండలు, 9 అడుగుల బుద్ధుని పాలరాతి విగ్రహాన్ని సందర్శించారు. అనంతరం అనుపులోని అశ్వమేధ యజ్ఞశాల, శ్రీచేత్యము, యాంపి థియేటర్, శ్రీరంగనాథస్వామి ఆలయాన్ని వీక్షించారు. అనంతరం 60 అడుగులు ఎత్తు నుంచి జాలువారుతున్న ఎత్తిపోతల జలపాతం అందాలను తిలకించి మైమరచిపోయారు. లాంచీల ద్వారా రూ. 1,27,450 ఆదాయం పర్యాటక శాఖకు సమకూరినట్లు లాంచీ యూనిట్ అధికారులు తెలిపారు.

మహిళా సాధికారతే సీఎం చంద్రబాబు లక్ష్యం

● టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్

నరసరావుపేట టౌన్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): సూపర్ సిక్స్ హామీలు, మహిళా సాధికారతే సీఎం చంద్రబాబునాయుడి లక్ష్యాలని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలు అమలు చేసి ధైర్యంగా ప్రజల్లోకి వస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో ఏ మహిళను కదిలించినా సంతోషం కనిపిస్తుందని, ఉచిత బస్సు ప్రయాణంపై వారు చాలా ఆనందంగా ఉన్నారని అన్నారు. మహిళల విద్యాభివృద్ధికి 2004లోనే సైకిళ్ళు పంపిణీ చేసిన ఘనత చంద్రబాబుదని, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంలో ఆయన చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. తల్లికి వందనం ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి రూ. 15వేలు ఇస్తూ బాలికల విద్యకు ప్రభుత్వం అండగా నిలిచిందని, ఎన్టీఆర్ భరోసాను ఒకేసారి రూ. వెయ్యి పెంచి రూ. 4 వేలు పెన్షన్ ఇస్తున్నామన్నారు. దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు సిలిండర్లు, అన్నదాత సుఖీభవ మొదటి విడతగా రూ. 7 వేలు ఇచ్చామని చెప్పారు. మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టులు ఇచ్చామని, మహిళా పారిశ్రామికవేత్తల కోసం ప్రత్యేకంగా ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీల ద్వారా రూ. 20 లక్షల వరకు రుణాలు, అందులో రూ. 10 లక్షల వరకు వడ్డీ రాయితీ కల్పిస్తున్నామని చెప్పారు. మహిళా సాధికారత, స్వావలంబనకు టీడీపీ ప్రాధాన్యం ఇస్తుందని, మహిళలకు అవకాశం ఇస్తే అద్భుతాలు చేస్తారని, అదే నమ్మకంతో సీఎం చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నారని కొమ్మాలపాటి శ్రీధర్ పేర్కొన్నారు.

ఎద్దుల బండలాగుడు పోటీలకు ప్రభుత్వం చేయూత

● ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు



ప్రథమ స్థానంలో నిలిచిన పల్నాడు జిల్లా ఎడ్లు

ప్రత్తిపాడు, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ఎద్దుల బండలాగుడు పోటీలకు ప్రభుత్వం చేయూత అవసరమని, ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి దృష్టికి తీసుకెళతానని చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ప్రత్తిపాడులో మూడో రోజు జరుగుతున్న నందమూరి తారాకరామారావు మెమోరియల్ ఒంగోలు జాతి ఎద్దుల బండలాగుడు పోటీలను ఆయన తిలకించారు. ఈ సందర్భంగా పోటీలలో తలపడుతున్న పశుపోషకులకు మెమొంటోలు అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఎద్దుల బండలాగుడు పోటీలను రాష్ట్రంలో తిరిగి ప్రారంభించిన ఘనత చంద్రబాబుదేనని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం పశుపోషణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. ఎద్దులను మేపడం ఎంతో ఖర్చుతో కూడుకున్న పని అని, అయినా రైతులు వ్యయ ప్రయాసలతో వాటిని మేపుతున్నారని కొని యాడారు. అలాంటి రైతులకు ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందన్నారు. జగన్ వెళుతూ ఖాళీ డబ్బాను ఇచ్చి వెళ్లాడని త్వరలోనే ప్రభుత్వం ద్వారా ఇలాంటి పందేల నిర్వహణకు చేయూత అందించే విధంగా ప్రయత్నం చేస్తామని ప్రత్తిపాటి పుల్లారావు హామీ ఇచ్చారు. రాష్ట్ర తెలుగు రైతు మీడియా కో-ఆర్డినేటర్ గింజుపల్లి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట మార్కెట్ యార్డు చైర్మన్ కరిముల్లా, నెల్లూరు సదాశివరావు, జవ్వాజి మదన్‌మోహన్, కుర్రి సుబ్బారెడ్డి, కాకాని సురేష్, పమిడి శ్రీనివాసరావు, మాకినేని జగన్, నువ్వుల సునీల్ చౌదరి, మామిళ్లపల్లి రామ్ గోపాల్, నక్కల అగస్టియన్, నల్లమోతు పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

ఆరుపళ్ల విభాగంలో సత్తాచాటిన పల్నాడు జిల్లా ఎడ్లు

ఆరుపళ్ల విభాగంలో జరిగిన పోటీలలో పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం, కేశానపల్లి గ్రామానికి చెందిన నెల్లూరి రామకోటయ్య ఎద్దుల జత 3,717 అడుగుల దూరం బండను లాగి ప్రథమ స్థానంలో నిలిచింది. అలాగే నంద్యాల జిల్లా పాణ్యం మండలం, కొత్తూరుకు చెందిన బీఆర్‌కే రెడ్డి, గుంటూరు జిల్లా మంగళగిరి మండలం, నవులూరుకు చెందిన బత్తుల శ్రీనివాసరావుకు చెందిన ఎద్దుల జత 3,600 అడుగుల దూరం బండను లాగి ద్వితీయ స్థానంలో, బాపట్ల జిల్లా జే పంగులూరుకు చెందిన గొట్టిపాటి రవి కుమార్ యూత్, పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం కేశానుపల్లి గ్రామానికి చెందిన కావ్యానంది బ్రీడింగ్‌బుల్స్ సెంటర్‌కు చెందిన ఎద్దుల జత 3,309 అడుగుల దూరం లాగి మూడవ స్థానంలో నిలిచింది. కృష్ణా జిల్లా పెనుమలూరు మండలం యనమలకుదురుకు చెందిన అనంతనేని శ్రీ కావ్య శ్రీమధు ఎద్దుల జత 3,300 అడుగుల దూరం బండను లాగి నాలుగో స్థానంలో, నంద్యాల జిల్లా ఎస్ కొత్తూరుకు చెందిన బీఆర్‌కే రెడ్డి, కేదార్ శర్వానందరెడ్డిలకు చెందిన ఎద్దుల జత 3,243.6 అడుగుల దూరం బండను లాగి ఐదవ స్థానంలో, బాపట్ల జిల్లా యద్దనపూడికి చెందిన ఎంకేఎం ఎద్దుల జత 3,058.2 అడుగుల దూరం బండను లాగి ఆరో స్థానంలో, ఎన్‌టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం తుర్లపాడుకు చెందిన దర్శి సాత్విక్, జశ్వంత్ సింహాకు చెందిన ఎద్దుల జత 2,712.10 అడుగుల దూరం బండను లాగి ఏడో స్థానంలో, గుంటూరు జిల్లా మంగళగిరి మండలం నవులూరుకు చెందిన బత్తుల శ్రీనివాసరావుకు చెందిన ఎద్దుల జత 2,556 అడుగుల దూరం బండను లాగి 8వ స్థానంలో నిలిచాయి. గెలిచిన ఎద్దుల యజమానులకు కమిటీ సభ్యులు నగదు బహుమతులను అందజేశారు.

అమలు కాని సీఎం హామీలు

(5వ పేజీ తరువాయి)

కుటుంబ కష్టాలన్నీ తీరిపోతాయని శారమ్మ ఆశించింది. అయితే ఇంతవరకు ఆమె ఇంటికి సోలార్ విద్యుత్ ఏర్పాటు చేయలేదు. ఆమె కుమారుడు నాగరాజుకు ఎస్సీ కార్పొరేషన్ రుణం అందలేదు. ఆమె కుమార్తె కృష్ణవేణికి నరసరావుపేటలోని ప్రైవేట్ కళాశాలలో ఎంసెట్ పరీక్ష రాసేందుకు ఉచితంగా శిక్షణ ఇచ్చారు. అయితే అమెకు ఫార్మసీలో సీటు వచ్చింది. నర్సింగ్ కోర్సు చేసేందుకు ఇష్ట పడుతున్న ఆమె ఈ ఏడాది ఖాళీగా ఉండి వచ్చే విద్యా సంవత్సరంలో నర్సింగ్‌లో చేరతానని తెలిపింది. ఇంటి బిల్లు బాకాయిలు చెల్లించలేదు.

ఏడుకొండలు పరిస్థితీ అలాగే..

ఆ తర్వాత ముఖ్యమంత్రి అదే గ్రామంలోని ఏడుకొండలు ఇంటికి వెళ్లి పింఛన్ అందజేశారు. వారింట్లో చంద్రబాబు స్వయంగా కాఫీ తయారు చేసి కొండలు కుటుంబ సభ్యులకు అందజేసి తాను తీసుకున్నారు. వారి కష్టసుఖాలు తెలుసుకున్నారు. ఇల్లు కట్టుకునేందుకు రుణంతో పాటు కుమారుడు సురేష్ స్వయం ఉపాధి కోసం బీసీ కార్పొరేషన్ నుంచి రూ.5 లక్షల రుణం అందివ్వాలని ఏడుకొండలు వినతి మేరకు ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఏడుకొండలు టైర్ల దుకాణానికి రూ.60 వేలు ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఇంటి నిర్మాణానికి రూ.2.50 లక్షలు అందజేస్తామని, రూ.2.50 లక్షలు పార్టీ పరంగా ఇస్తామని హామీ ఇచ్చారు. ఆరు నెలల్లో ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని చంద్రబాబు ఏడుకొండలకు సూచించారు. రేకుల ఇంటిని కూల్చివేసి చేపట్టిన ఇంటి నిర్మాణం తుది దశకు చేరుకోగా ముఖ్యమంత్రి హామీ మేరకు ఆర్థిక సాయం అందలేదు. దీంతో ఆర్థిక ఇబ్బందులతో ఏడుకొండలు ఇంటి నిర్మాణ పనులు నిలిపివేశారు. పార్టీ తరపున రూ.లక్ష ఇచ్చారని ఏడుకొండలు కొడుకు సురేష్ తెలిపారు. ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నాడు. అయితే చంద్రబాబు హామీ ఇచ్చిన 24 గంటల్లోనే టైర్లకు గాలి పెట్టే రూ.60,000 విలువైన యంత్రాన్ని కలెక్టర్ అరుణ్‌బాబు స్వయంగా అందజేశారు. ఇంటి నిర్మాణం బిల్లుల కోసం ఎదురు చూస్తున్నారు.

ప్రతిపాదనలతో సరి..

గ్రామంలో కల్యాణ మండపం నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని చంద్రబాబు హామీ ఇవ్వగా పంచాయతీరాజ్ శాఖ అంచనాలు రూపొందించిందే కానీ నిధులు విడుదల కాలేదు.

గ్రామంలో గృహాలు నిర్మించుకున్న లబ్ధిదారుల బకాయిలు రూ.24 లక్షలు వెంటనే చెల్లించాలని అధికారులను సీఎం ఆదేశించగా ఇంతవరకు బకాయిలు చెల్లించలేదని గ్రామస్థులు తెలిపారు.

బుడిగజంగాల సమస్యలు పరిష్కరిస్తామని, గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటానని భరోసా ఇచ్చారు. అయితే ఇంతవరకు బుడిగజంగాలకు కుల ధ్రువపత్రాలు జారీ చేయలేదు. ఈ నేపథ్యంలో గ్రామానికి చెందిన ఓ బాలిక ఐఐటీలో సీటు కోల్పోయింది.

గ్రామంలో నాటి పర్యటనలో సీఎం ప్రకటించిన లెదర్ పార్కుకు సంబంధించి నేటి వరకు కార్యాచరణ రూపొందించలేదు. జిల్లాలోని రెండు ప్రాంతాల్లో లెదర్ పార్కు ఏర్పాటుకు స్థలాలను పరిశీలించారు. పార్కు ఏర్పాటు స్థల పరిశీలన స్థాయి దాటలేదు.

15 మంది జూదరుల అరెస్టు



పోలీసుల అదుపులో జూదరులు

సత్తెనపల్లి, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): పేకాట స్థావరంపై పట్టణ సీఐ నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో సిబ్బంది దాడులు చేసి 15 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ. 2,45,670 నగదును స్వాధీనం చేసుకున్నారు. పట్టణంలోని మన్నెం రెసిడెన్సీలో శనివారం కొందరు పేకాట శిబిరం నిర్వహిస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు సీఐ నాగమల్లేశ్వరరావు, ఎస్ఐ పవన్ కుమార్ తమ సిబ్బందితో కలిసి అకస్మాత్తుగా దాడి చేశారు. అక్కడ పేకాట ఆడుతున్న 15 మందిని అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ 2,45,670 నగదును, 21 సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ పట్టణ పరిధిలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు.

నెమలిపురి, రొంపిచర్ల మీదుగా రెండు ప్రత్యేక రైళ్లు

గుంటూరు, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): నెమలిపురి, రొంపిచర్ల మీదుగా తిరుపతి, చర్లపల్లికి రెండు ప్రత్యేక రైళ్లను సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు నెలల్లో నడపాలని రైల్వేశాఖ నిర్ణయించింది. చర్లపల్లి - తిరుపతి (07013) ప్రత్యేక రైలు సెప్టెంబరు 9వ తేదీ నుంచి నవంబరు 25వ తేదీ వరకు ప్రతి మంగళవారం నడవనుండగా, తిరుపతి - చర్లపల్లి (07014) ప్రత్యేక రైలు సెప్టెంబరు 10వ తేదీ నుంచి నవంబరు 26వ తేదీ వరకు ప్రతి బుధవారం నడవనుంది.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.60 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	111, 119, 130
చికెన్ విత్ స్కిన్(కిలో)	210.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	220.00

4న గంగమ్మ చెరువుకు బహిరంగ వేలం

అచ్చంపేట, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఓర్వకల్లు గ్రామ పంచాయతీ పరిధిలోగల గంగమ్మ చెరువుకు సెప్టెంబరు 4వ తేదీన బహిరంగ వేలం పాటలు నిర్వహిస్తున్నట్టు గ్రామ కార్యదర్శి ఎస్‌కే రజీజ్, సర్పంచ్ చెల్లి జయశ్రీ ఆదివారం ప్రకటనలో తెలిపారు.

సంక్షిప్తం...

● అచ్చంపేట: అచ్చంపేట పంచాయతీ పరిధిలోని చామర్రులో ఆదివారం వరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్టు చామర్రు రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాసమూర్తి తెలిపారు.

● వర్షాలు పడుతున్న నేపథ్యంలో జ్వరాలు రాకుండా ఉండేందుకు అచ్చంపేటలోని వీరభద్రకాలనీలో హోమియో మందులు పంపిణీ చేసినట్టు సీపీఎం నాయకులు హనుమంతరావు తెలిపారు.

● పిడుగురాళ్ళ, చిలకలూరిపేట కమిటీల ఆధ్వర్యంలో అచ్చంపేటలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం నిర్వహించినట్టు త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి, హిందూ జ్ఞానవేదిక సభ్యులు తెలిపారు.

● సత్తెనపల్లి: ఎరువుల కొరత లేకుండా కూటమి చర్యలు తీసుకోవాలని లోక్ జనశక్తి పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జొన్నలగడ్డ విజయకుమార్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు.

● సత్తెనపల్లి రూరల్: మండలంలోని దీపాలదిన్నెపాలెం గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు గుంటుపల్లి నాగేశ్వరరావు(73) అనారోగ్యంతో ఆదివారం మృతిచెందాడు. ఆయన మృతదేహాన్ని మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ మక్కపాటి రామచంద్రరరావు, డైరెక్టర్ పాటిబండ్ల పూర్ణచంద్రరావు, టీడీపీ నాయకులు కిలారి కృష్ణగిరి సుమన్, శాఖమూరి సతీష్ సందర్శించి నివాళులర్పించారు.

● కారంపూడి: అర్హులైన దివ్యాంగులందరికీ సెప్టెంబర్ 1వ తేదీన పింఛన్‌ను కూటమి ప్రభుత్వం అందిస్తుందని టీడీపీ మండల అధ్యక్షుడు గోళ్ల సురేష్‌యాదవ్ అన్నారు. పట్టణంలోని ఆర్అండ్‌బీ బంగ్లాలో ఆదివారం ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు కూటమి ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. వైసీపీ తప్పుడు ప్రచారాలను నమ్మవద్దన్నారు.

● రెంటచింతల: గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి వేతనదారులు ఈశ్రమ్ ద్వారా జీవిత బీమా చేయించాలని ఉపాధి హామీ ఏపీవో వెంకటేశ్వర్లు కోరారు. ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు ఈ విషయంలో చొరవ చూపాలని కోరారు.

సాగరమాత ఆలయంలో ప్రార్థనలు

విజయపురిసౌత్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): స్థానిక సాగరమాత ఆలయంలో ఆదివారం భక్తులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆలయ విచారణ గురువులు పామిశెట్టి జోసఫ్ బాలసాగర్ ఆధ్వర్యాన దివ్యబలిపూజ, తేరు ప్రదిక్షణ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో సాగరమాతను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా తరలిరావడంతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి.

ఘనంగా దివ్యాంగుల పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవం

దుర్గి, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ముటుకూరులో ఆదివారం ఎమ్మార్పీ ఎస్ ఆధ్వర్యాన దివ్యాంగుల పోరాట సమితి 18వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఈనెల 9వ తేదీన హైదరాబాద్‌లో జరిగే మహాగర్జన సభకు తరలిరావాలని కోరారు.

రాజుపాలెం ఏఎంసీ మాజీ డైరెక్టర్ మృతి

నకరికల్లు ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి) : రాజుపాలెం ఏఎంసీ మాజీ డైరెక్టర్ చీమలమర్రి గ్రామానికి చెందిన దేవరశెట్టి శ్రీనివాసరావు (59) శనివారం మృతి చెందాడు. ఆదివారం శ్రీనివాసరావు భౌతికకాయాన్ని సందర్శించిన వైసీపీ సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గజ్జల సుధీర్ భార్గవ్‌రెడ్డి సంతాపాన్ని తెలిపారు.

భార్యకు పింఛను మంజూరు చేయాలి

నకరికల్లు ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): పెన్షన్ పొందుతున్న భర్త మృతి చెందితే వెంటనే అదే నెలలో భార్యకు పెన్షన్ మంజూరు చేయాలని సమాచార హక్కు ప్రచార ఐక్యవేదిక జిల్లా కార్యదర్శి షేక్ ముజావర్ జాన్ అహ్మద్ కోరారు. మండలంలోని కొన్ని గ్రామాల్లో అధికారులు నామినీకి వెంటనే మంజూరు చేయకుండా ఆ తరువాత నెలల్లో మంజూరు చేయడం వల్ల బాధితులు ఇబ్బందులకు గురవుతున్నారని అహమ్మద్ ఆదివారం ప్రకటన లో కోరారు.

అన్నదానానికి ముస్లిం నేత బియ్యం విరాళం



బియ్యం టిక్కీని నిర్వాహకులకు అందజేస్తున్న మొగల్ జాన్

క్రోసూరు, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): మండలంలోని దొడ్లేరులో గణేష్ ఉత్సవాల్లో ఓ ముస్లిం నేత మత సామరస్యాన్ని చాటుకున్నాడు. మం డలంలోనే పెద్ద గ్రామమైన దొడ్లేరులో 15 చోట్ల గణేష్ ఉత్సవాలు జరుగుతుండగా అన్ని చోట్ల అన్నదానం కోసం గ్రామానికి చెందిన ముస్లిం నాయకుడు, టీడీపీ మండల అధ్యక్షుడు షేక్ మొగల్‌జాన్ బియ్యాన్ని విరాళంగా అందజేశారు. ఉత్సవాలు జరిగే ప్రదేశాలకు బి య్యం టిక్కీలను స్వయంగా మోసుకుంటూ వచ్చి ఉత్సవాల నిర్వాహకులకు ఆయన అందజేశారు. అన్ని చోట్ల కలిపి సుమారు పది క్వింటా ళ్ల వరకు బియ్యాన్ని అందించినట్టు తెలిపారు.

గ్రామీణ పశువైద్యశాలను అప్‌గ్రేడ్ చేయాలి

నకరికల్లు, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): కుంకలగుంటలో ఉన్న గ్రామీణ పశు వైద్యశాలను వెటర్నరీ డిస్పెన్సరీగా అప్‌గ్రేడు చేయాలని రైతులు కూటమి ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు. 2024 పశుగణన ప్రకారం వెటర్నరీ డిస్పెన్సరీకి అన్నివిధాలా అర్హత ఉంది. 2016లోనే ఈ గ్రామీణ పశు వైద్యశాలను అప్‌గ్రేడ్ చేసి బీవీఎస్‌ఈ విద్యార్హత కలిగిన వైద్యుడిని ఇక్కడకు కేటాయించారు. ఈ పశు వైద్యశాలను వెటర్నరీ డిస్పెన్సరీగా అప్‌గ్రేడ్ చేయాలని పాడి పరిశ్రమ రైతులు కోరుతున్నారు.

ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

● పదిమంది ప్రయాణికులకు గాయాలు

రాజుపాలెం, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): ఆగి ఉన్న లారీని ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో పదిమందికి గాయాలైన ఘటన గుంటూరు- మాచర్ల రహదారిపై కోటనెమలిపురి గ్రామ సమీపంలో ఆదివారం ఉదయం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. అమరా వతి నుంచి మాచర్ల ఇసుకలోడుతో వెళ్తున్న లారీ కోటనెమలిపురి గ్రా మ సమీపంలోని రైల్వేబ్రిడ్జి మీదకు వచ్చేసరికే బ్రేక్ డౌన్ అవ్వటంతో ఆగిపోయింది. అదే సమయంలో క్రోసూరు నుంచి పిడుగురాళ్ల వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ఘటనలో సుమారు పదిమందికి గాయాలయ్యాయి. గాయయపడిన వారిని స్థానిక ఎస్ఐ వేణుగోపాల్ చికిత్స నిమిత్తం 108 వాహనంలో పిడుగు రాళ్ల ప్రవేటు ఆస్పత్రికి తరలించారు.

గురజాలకు.. ఆత్మగౌరవయాత్రకు విడదీయలేని బంధం

● టీడీపీ రాష్ట్ర చరిత్రలో సెప్టెంబరు ఒకటికి ఓ ప్రత్యేకత

● ఎమ్మెల్యే యరపతినేని



మాట్లాడుతున్న ఎమ్మెల్యే యరపతినేని

పిడుగురాళ్ల, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర విభజన సమయంలో చంద్రబాబునాయుడు రాష్ట్ర పర్యటన తలపెట్టినట్లు ఎక్కడి నుండి ఎలా మొదలుపెట్టాలనే ఓ పెద్ద చర్చ జరిగిందని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం పిడుగురాళ్ల పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాడు చంద్రబాబు పర్యటనకు కొందరు నేతలు వెనుకంజ వేసే సమయంలో పల్నాడులోని గురజాల నుండే యాత్ర మొదలుపెట్టాలని తానిచ్చిన భరోసాతో చంద్రబాబునాయుడు ఆత్మగౌరవ యాత్ర ప్రారంభించారన్నారు. సెప్టెంబరు 1కి గురజాలకు ఎంతో అనుబంధం వుందన్నారు. సెప్టెంబరు 1, 1995న ముఖ్యమంత్రిగా చంద్రబాబు తొలిసారి ప్రమాణస్వీకారం చేసిన రోజని ఆ తరువాత 2013 సెప్టెంబరు 1న గురజాల నియోజకవర్గంలోని పొందుగల నుండి ఆత్మగౌరవయాత్ర ప్రారంభమైందన్నారు. పల్నాడు జిల్లా నుండి ప్రారంభమైన ఆత్మగౌరవయాత్రకు కృష్ణాజిల్లాలోనూ చంద్రబాబు యాత్రకు గురజాల నుండే తనతోపాటు పార్టీ శ్రేణులు అండగా తరలివెళ్లటం జరిగిందన్నారు. రాష్ట్రాన్ని ఐదేళ్లు పాలించిన వైసీపీ నేతలు అడ్డగోలుగా పాలన కొనసాగించడం వల్ల ఆర్థిక వ్యవస్థలన్నీ కుదేలయ్యాయన్నారు. 75 సంవత్సరాల వయసులో చంద్రబాబు ఇప్పటికీ 18 గంటలు రాష్ట్ర అభివృద్ధి కొరకే కృషి చేస్తున్నారని, రాష్ట్రాన్ని ఐటి హబ్‌గా మార్చేందుకు చంద్రబాబు చేస్తున్న ప్రయత్నానికి పారిశ్రామిక వేత్తలు కూడా స్పందించి రాష్ట్రానికి తరలివస్తున్నారన్నారు.

మూడు తరాల నేతలతో యరపతినేని

1994లో స్వర్గీయ ఎన్‌టి రామారావు గురజాల టిక్కెట్ తనకు కేటాయించడం, ఆ తరువాత చంద్రబాబు కూడా తనకు వరుసగా ఏడుసార్లు నియోజకవర్గం నుండే పోటీచేసే అవకాశాన్ని కల్పించారన్నారు. టీడీపీ చరిత్రలో ఒకే అభ్యర్థి ఒకే నియోజకవర్గం నుండి ఏడుసార్లు పోటీ చేసే అరుదైన అవకాశం దక్కటం తన అదృష్టమని యరపతినేని తెలిపారు. మొదటగా ఎన్‌టిఆర్, ఆ తరువాత చంద్రబాబు, లోకేశ్‌లతో కలిపి మూడు తరాల నేతలతో తనకు, గురజాల ప్రత్యేక అనుబంధం వుందన్నారు.

నేటికి ఓ ప్రత్యేకత

2025 సెప్టెంబరు 1వ తేదీకి ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఓ ప్రత్యేకత తీసుకొచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళ పేరుతో ఎన్నో పథకాలు తెచ్చినా స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం పథకం ఎంతగానో పేరు తెచ్చిందన్నారు. ఆ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని నేటి సాయంత్రం పట్టణంలోని జానపాడు రోడ్డులో 30వేల మందికి పైగా మహిళలతో స్త్రీశక్తి సభ నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యఅతిధిగా హోంమంత్రి అనిత, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, గుంటూరు-2 ఎమ్మెల్యే గల్లా మాధవితో పాటు నన్నపనేని రాజకుమారి, తదితరులు హాజరుకానున్నారు. ఇప్పటివరకు అన్ని వేదికలపై పురుషులకే ప్రధానస్థానం వుండేదని, స్త్రీశక్తి సభకు మాత్రం పురుషులకు వేదికపై నోచాన్స్ అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి మహిళలే స్త్రీశక్తి సభకు తరలిరానున్నారన్నారని ఎమ్మెల్యే తెలిపారు. సమావేశంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పులుకూరి కాంతారావు, పాండురంగ శ్రీను, వడ్డవల్లి సర్వేశ్వరరావు, గండికోట వెంకటేశ్వర్లు, బడిగుంచల వెంకటేశ్వర్లు, జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, బెల్లంకొండ భద్రి, జనసేన నేతలు కటకం అంకారావు, కామిశెట్టి రమేష్, బీజెపి జిల్లా అధ్యక్షుడు యేలూరి శశికుమార్, పిల్లి చెన్నారావు, సయ్యద్ అమీర్‌అలీ, మందా డేవిడ్, వడ్డవల్లి సాంబశివరావు, మల్లెల ఆదినారాయణ, వున్నం సురేష్, ముప్పాళ్ల సాంబయ్య, యడ్లపల్లి శివ, పావులూరి కోటయ్య, కొరముట్ల అంజనేయులు, ఎల్‌వీఆర్ పాల్గొన్నారు.

కోలాహలంగా వినాయకుడి విగ్రహ నిమజ్జనాలు

● మేళ తాళాలతో ఊరేగింపుగా నిమజ్జనానికి తరలింపు



దాచేపల్లిలో గణపతి మండపాల వద్ద కోలాటం చేస్తున్న మహిళలు



మాచర్ల: వినాయకుని నిమజ్జనంలో మహిళలు



కారంపూడి: కోలాట ప్రదర్శనలో చిన్నారులు



దుర్గి: పూజల్లో టీడీపీ యువనేత అక్కిరెడ్డి తదితరులు

మాచర్లటౌన్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): మాచర్ల పట్టణ, మండల పరిధిలో ఆదివారం వినాయకుడి విగ్రహ నిమజ్జనాలు కోలాహలంగా జరిగాయి. మేళాతాళాలు, డీజేల నడుమ యువత, మహిళలు నృత్యాలతో విగ్రహాలను ఊరేగింపుగా నిమజ్జానికి తరలించారు. తాళ్లపల్లి, జమ్మలమడక కుడికాలువ వద్ద సుమారు 50 విగ్రహాలను నిమజ్జనం చేశారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణ సీఐ ప్రభాకర్, ఎస్ఐ వెంకట్రావు, రూరల్ ఎస్ఐ సంధ్యారాణి బందోబస్తు నిర్వహించారు.

● మాచర్ల పట్టణంలోని హేమశ్రీ అపార్టెమెంట్‌లో లడ్డు రూ.92 వేలు పలికింది.

కారంపూడి మండలంలోని చింతపల్లిలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు 26 సంవత్సరాలుగా వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం చిన్నారులు కోలాట ప్రదర్శన అలరించింది. ఆర్యవైశ్య మహిళా మండలి సభ్యులు విష్ణు, లలిత సహస్రనామ పారాయణం చేశారు.

● మాచవరం మండలంలోని పలు గ్రామాల్లో గణేష్ నిమజ్జనోత్సవాలు వైభవంగా నిర్వహించారు. మాచవరం, వేమవరం, పిన్నెల్లి, మోర్జంపాడు, పిల్లుట్ల, మల్లవోలు తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన విగ్రహాలను ఊరేగింపుగా నిమజ్జన కార్యక్రమాలకు తరలిం చారు. కొన్ని గ్రామాల వారు గోవిందాపురం, మరి కొన్ని గ్రామాల వారు రేగులగడ్డ, వెల్లం పల్లి కృష్ణా నదిలో నిమజ్జనం చేశారు.

● దాచేపల్లి మండలంలో గణపతి విగ్రహాలు నిమజ్జనానికి తరలివెళ్లాయి. మహిళలంద రూ చివరి రోజున గణపతి మండపాల వద్ద కోలాటాలు చేశారు. నిమజ్జన కార్యక్రమాల్లో యువకులతో పాటు పోటాపోటీగా మహిళలు డ్రమ్స్ వద్ద గులాంలు చల్లుకుంటూ చిందులు వేస్తూ తమ స్త్రీ శక్తిని చాటుకున్నారు. దాచేపల్లి మండలం నుంచి 80కి పైగా విగ్రహాలు నిమజ్జనానికి తరలి వెళ్ళాయి.

● సత్తెనపల్లి పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయకుని ప్రతిమలను ఊరేగింపుగా తీసుకెళ్లి పట్టణంలోని గుంటూరు రోడ్డులో ఉన్న ఎన్ఎస్‌పీ కాలువలో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.

● రాజుపాలెం మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రతిమలను ఊరేగింపు చేసి అందుబాటులో ఉన్న కాలువల్లో నిమజ్జనం చేశారు.

● బెల్లంకొండ మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం నిమజ్జన వేడుకలను వైభ వంగా నిర్వహించారు. బెల్లంకొండలోని సుగాలీకాలనీలో ఏర్పాటు చేసిన వినాయక విగ్ర హం వద్ద పీఎస్‌కే మస్తాన్ షరీఫ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగిరెడ్డిపాలెంలో వెన్నా సీతారామిరెడ్డి వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేళతాళా లతో డప్పు వాయిద్యాలతో వినాయక విగ్రహాన్ని నిమజ్జనానికి తరలించారు. పలు గ్రామాల్లో మేళ తాళాలతో వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు.

● దుర్గి మండలంలో ఆదివారం వినాయకుడి విగ్రహాలు భారీగా నిమజ్జనానికి తరలివెళ్లాయి. దుర్గిలో సింగు నాగేశ్వరరావు, కపలవాయి టెంపర్ శ్రీనివాసరావు, రామారావుల ఆహ్వానం మేరకు టీడీపీ యువనేత జూలకంటి అక్కిరెడ్డి, కుర్రి శివారెడ్డి విచ్చేసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

● గురజాల పట్టణంలోని రెడ్డిబండ సెంటర్ వద్ద కాకతీయ గణేష్ ఉత్సవ కమిటి ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఆదివారం నిమజ్జనం చేశారు. 51 కేజీల లడ్డు ప్రసాదాన్ని పోటు శ్రీకాంత్ రూ.లక్షా 81 వేలకు దక్కించుకున్నారు.

పలువురికి సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ పురస్కారం



గుంటూరులో చింతల నరసింహారావుకు ప్రతిభా పురస్కారం అందజేస్తున్న దృశ్యం

పిడుగురాళ్ల, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): పిడుగురాళ్లలోని ఎస్టీ జోసఫ్ బాలికల హైస్కూల్లో పనిచేస్తున్న తెలుగు ఉపాధ్యాయుడు చింతల నరసింహారావు ఆదివారం గుంటూరులో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ ప్రతిభా పురస్కారం అందుకున్నారు. అదేవిధంగా పిడుగురాళ్లలోని స్కాలర్స్ హైస్కూల్లో హిందీ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న షేక్ ఖనిష్‌బాషా, గణితం ఉపాధ్యాయుడుగా చేస్తున్న బొక్కిసం శ్రీనివాసరావులు జాతీ య ప్రతిభా పురస్కారం అందుకున్నారు. మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు, చలపతి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ వైవీ ఆంజనేయులు, ఫౌండర్ అండ్ చైర్మన్ నాగయ్య తదిత రులు నరసింహారావు, ఖనిష్‌బాషా, శ్రీనివాసరావులను ప్రశంసాపత్రంతో సత్కరించారు.

బాలసాహితీవేత్త మాన్‌సింగ్‌కు తెలుగుతేజం పురస్కారం



తెలుగుతేజం పురస్కారం అందుకుంటున్న మాన్‌సింగ్ నాయక్

కారంపూడి, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): కారంపూడి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మెయిన్‌లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ప్రముఖ బాలసాహితీవేత్త, కవి, రచయిత మాన్‌సింగ్‌నాయక్ నరసరావుపేటలోని భువనచంద్ర టౌన్ హాల్లో ఆదివారం జరిగిన తెలుగుభాషా దినోత్సవంలో తెలుగుతేజం పురస్కారం అందుకున్నారు. శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాపకుమార్, ఎమ్మెల్యే చదలవాడ అరవింద్‌బాబు చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా మాన్‌సింగ్ నాయక్‌ను పాఠశాల సిబ్బందితోపాటు ఎంఈవోలు, భాషాభిమానులు అభినందించారు.

లింగాకర్షక బుట్టలతో పంటరక్షణ

పిడుగురాళ్ల, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): ఇటీవల పల్నాడులో కురిసిన అధిక వర్షాలకు పత్తిపంటలో వచ్చే ఆకుమచ్చ, కాయకుళ్లు నివారణకు సాఫ్ అనే తెగులు మందును ఎక రాకు 300 గ్రాములు చొప్పున పిచికారి చేసుకోవాలని పిడుగురాళ్ల ఇన్‌చార్జ్ వ్యవసాయశాఖ అధికారి వెంకటేష్ తెలిపారు. ఆదివారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన వర్షాలకు పత్తికి నష్టం అనే కథనానికి వ్యవసాయ అధికారులు స్పందించారు. గులాబి రంగు కాయ తొలిచే పురుగు యాజమాన్యంలో భాగంగా రైతులందరూ సామూహిక లింగాకర్షక బు ట్టలను ఏర్పాటుచేసుకోవాలని ఇన్‌చార్జ్ వ్యవసాయ అధికారి వెంకటేష్ రైతులకు పలు సూచనలు చేశారు.

కరాటే పోటీల్లో సత్తెనపల్లి విద్యార్థుల ప్రతిభ



సౌత్ జోనల్ కరాటే పోటీల్లో ప్రతిభ చూపిన సత్తెనపల్లి విద్యార్థులు

సత్తెనపల్లి, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ఈనెల 30వ తేదీ బెంగళూరు లోని కోరమండల్ ఇండోర్ స్టేడియంలో జరిగిన సౌత్ ఇండియా స్థా యి జోనల్ కబడ్డీ పోటీల్లో సత్తెనపల్లికి చెందిన షికకామ్ షిటోరి యా కరాటే సెంటర్‌కు చెందిన విద్యార్థులు ప్రతిభ చూపారు. బాలికల కటా విభాగంలో అక్షయరెడ్డి, బాలుర కటా విభాగంలో బీ జశ్వంత్, ఎంవీ బాలాజీ, కిరణ్, అషిత్, సత్యనారాయణలు బాలుర కటా విభాగంలో ప్రతిభ చూపి బ్రాంజ్, గోల్డ్ మెడల్ సాధించారని కరాటే మాస్టారు ఏ వీరబ్రహ్మం తెలిపారు.



రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ విజేత విజయనగరం జట్టు

రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ విజేతగా విజయనగరం

సత్తెనపల్లి రూరల్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ధూళిపాళ్ళ సమీపంలో గల లయోలా ఇంజనీరింగ్ కళాశాల క్రీడా మైదానంలో రెండు రోజులుగా జరుగుతున్న 12వ రాష్ట్ర స్థాయి సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ మహిళల సాఫ్ట్‌బాల్ పోటీలు ఆదివారం ముగి శాయి. పోటీల్లో విజయనగరం జిల్లా జట్టు విజయం సాధించగా రెండో స్థానంలో గుం టూరు జిల్లా జట్టు నిలిచినట్టు సాఫ్ట్‌బాల్ వంశీ కృష్ణారెడ్డి తెలిపారు. విజేత జట్టుతో పాటు రన్నర్‌గా నిలిచిన జట్ల సభ్యులకు పోటీల నిర్వాహకులు కప్పుతో పాటు షీల్డ్‌లు, ప్రశంసా పురస్కారాలు, క్రీడాకారులకు మెడల్స్‌ను అందజేశారు. బహుమతి ప్రధానోత్సవం లో పీడీ దాసరి కోటేశ్వరరావు, సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి సామంత్‌రెడ్డి, ఎంవీ రమణ, సుబ్బారావు, వీ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

అభ్యుదయ కవి ఆరుద్ర రచనలు సమాజానికి ఆదర్శనీయం



అభ్యుదయ రచయిత ఆరుద్రకు నివాళులర్పిస్తున్న దృశ్యం

పెదకూరపాడు, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): అభ్యుదయ కవి ఆరుద్ర రచనలు సమాజా నికి ఆదర్శనీయమని మాజీ ఎంపీపీలు బెల్లంకొండ రామగోపాలరావు, గల్లా బాబూరావు లు అన్నారు. పెదకూరపాడులో అభ్యుదయ కవి ఆరుద్ర శత జయంతిని ఆదివారం ఆయ న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రజాకవి దర్శి శేషా రావు, గుత్తా వెంకటేశ్వర్లు, పొట్టి సత్యనారాయణ, షేక్ బాబు, సంజీవరావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘ అభివృద్ధికి సాంబశివరావు సేవలు అభినందనీయం



సాంబశివరావు దంపతులను సన్మానిస్తున్న డీజీఎం పీటీవీడీ ప్రసాద్, నాగోతు నాగార్జున తదితరులు

అమరావతి, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): మునగోడు పీఏసీఎస్ అభివృద్ధి, రైతులకు సత్వర రుణాల మంజూరు, ఎరువుల పంపిణీలో సంఘ సీఈవోగా బీ సాంబశివరావు చేసిన సేవలు అభినందనీయం అని జీడీసీసీ బ్యాంకు డీజీఎం పీడీవీడీ ప్రసాద్ అన్నారు. ఆదివారం సాంబశివరావు ఉద్యోగ విరమణ సంద ర్భంగా ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో డీజీఎంతో పాటు పలువురు బ్యాంకు అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమానికి సంఘ మాజీ అధ్యక్షుడు చిరుమామిళ్ల శౌరయ్య అధ్యక్షత వహించగా సంఘ చైర్‌పర్సన్ నాగోతు నాగార్జున ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏజీఎం సుబ్బారావు, అమరావతి బ్రాంచి మేనేజరు సుధీర్ కుమార్, ఇఫ్కో, కోరమాండల్, క్రిబ్కో ఎరువుల కంపెనీల మేనేజర్లు లోకేష్, రఘువరన్, మధుకిరణ్, తిరుపతిరావు, సుబ్రహ్మణ్యంలు, లోకేష్‌రెడ్డి పాల్గొని సాంబశివరావు దంపతులను సన్మానించారు.

గుర్తు తెలియని మృతదేహానికి అంత్యక్రియలు



గుర్తు తెలియని మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహిస్తున్న గోవిందరెడ్డి

మాచర్లటౌన్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని మృతదేహానికి ఆదివారం స్వామి వివేకానంద ట్రస్ట్ వ్యవస్థాపకుడు మెట్టు గోవిందరెడ్డి అంత్యక్రియలు నిర్వహించారు. దుర్గి మండలం అడిగొప్పులలో పాడుబడ్డ బావిలో లభ్యమైన గుర్తు తెలియని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు పోలీసులు తరలించారు. మృతదేహంకు సంబంధించిన బంధువులు ఎవరూ రాకపోవడంతో దుర్గి ఎస్ఐ సుధీర్‌కు మార్ విజ్ఞప్తి మేరకు గోవిందరెడ్డి స్పందించి ట్రస్ట్ సభ్యులతో కలిసి ఆ మృతదేహానికి అంత్యక్రియలు జరిపారు.

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

జిల్లా శాలివాహన సంఘం అధ్యక్షుడిగా చిన అంజయ్య

నరసరావుపేట రూరల్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లా శాలివాహన సంఘం అధ్యక్షుడిగా తొర్లకొండ చినఅంజయ్య ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాలివాహన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఐలాపురం బాస్కర శ్రీనివాస్, సంఘం అభివృద్ధి కార్పొరేషన్ చెర్మన్ పేరేశి ఈశ్వర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జిల్లాలో కులం ఆర్థికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రాచవరపు ఏడుకొండలు, మంగమ్మ, రంగయ్య, రోశయ్య, వీరబ్రహ్మం, రమేష్, వెంకట అప్పారావు, మస్తానరావు, రత్తయ్య, కొండలరావు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి ఎంపీడీవోగా సుగుణ

శావల్యాపురం, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీడీవోగా పొట్టిపాలెం సుగుణ సోమవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. ఎంపీడీవో పేరుమీన సీతారామయ్య శిక్షణ నిమిత్తం నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు బాపట్లలోని ఈటీసీ సెంటర్‌కు వెళ్లనున్నారు. దీంతో డిప్యూటీ ఎంపీడీవో సుగుణకు ఇన్‌చార్జిగా అదనపు బాధ్యతలను అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

'స్త్రీ శక్తి' విజయోత్సవ సభకు తరలిరండి: ఎమ్మెల్యే అరవిందబాబు

నరసరావుపేట టౌన్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకం విజయోత్సవ సభ మంగళవారం సాయంత్రం 3 గంటలకు పట్టణంలోని భువన్‌చంద్ర టౌన్‌హాలులో నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సభకు కూటమి కార్యకర్తలు, నాయకులు అశేషంగా తరలిరావాలని ఆయన పేర్కొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి రూ.1,00,116 విరాళం

ఇసప్పాలెం (నరసరావుపేట రూరల్), ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ఇసప్పాలెం గ్రామంలోని మహంకాళి అమ్మవారి ఆలయ పునఃనిర్మాణానికి రొంపిచర్ల మండలం బుచ్చిపాపనపాలేనికి చెందిన గానుగపంట వీరారెడ్డి, విజయలక్ష్మి దంపతులు, కుమారుడు రాకేష్‌రెడ్డి, కుమార్తె హర్షితరెడ్డి రూ.1,00,116 విరాళమిచ్చారు. ఆలయ ఈఓ నలబోతు మాధవి దేవికి నగదు అందజేశారు. ఆదివారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో దాతలు పాల్గొన్నారు.

డీఎస్సీలో మూడు పోస్టులకు అర్హత


రామాంజనేయులు

నరసరావుపేట టౌన్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేటకు చెందిన తిరుమలగిరి రామాంజనేయులు డీఎస్సీ-2025 మెరిట్ జాబితాలో మూడు పోస్టులకు అర్హతసాధించారు. జోన్ 3లో పీజీటీలో 16 ర్యాంకు, స్కూల్ అసిస్టెంట్, టీజీటీ పోస్టులకు ఎంపిక అయ్యారు. 2018లో జరిగిన డీఎస్సీలో రామాంజనేయులు మూడు మార్కులతో జాబ్ కోల్పోయారు. ఆ తర్వాత గ్రామ-వార్డు సచివాలయ పరీక్షలలో విజయం సాధించారు. పట్టణంలోని 15వ వార్డు సచివాలయంలో అడ్మిన్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వర్తించారు. కానీ ఆ ఉద్యోగంపై ఆసక్తి లేకపోవడంతో రాజీనామాచేసి, మెగా డీఎస్సీలో విజయం సాధించారు.

ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

నూజెండ్ల, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పాత నాగిరెడ్డిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న ఎండ్లూరి మల్లేశ్వరరావు ఉద్యోగ విరమణ కార్యక్రమం ఆదివారం వినుకొండ పట్టణంలోని ఓ ప్రైవేట్ పంక్షన్ హాల్‌లో జరిగింది. ఎంఈవో కె.సత్యనారాయణ మాట్లాడుతూ ఉపాధ్యాయులు నూతన సాంకేతిక పరిజ్ఞానంతో విద్యాబోధన చేయడం ద్వారా అంతర్జాతీయ జాతీయ స్థాయిలో విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించ గలుగుతారన్నారు. వినుకొండ ఎంఈవో జఫ్రుల్లాఖాన్, ప్రధానోపాధ్యాయని పి.జానకి, బీవీ నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆరుగురు జూదరుల అరెస్టు

● రూ.14,700 నగదు స్వాధీనం

యడ్లపాడు, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): వంకాయలపాడులోని పేకాట స్థావరంపై పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఎస్‌ఐ శివరామకృష్ణ ఆరుగురుని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.14,700 నగదును స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

విశ్రాంత ఉద్యోగులకు సత్కారం

చిలకలూరిపేట, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): స్థానిక శారద మున్సిపల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నార్నె విజయశ్రీ, డీఆర్ఎన్ఎస్‌సీవీఎస్ కళాశాల ప్రిన్సిపల బైరా సుజాత ఉద్యోగ విరమణ పొందారు. ఆదివారం జరిగిన వేర్వేరు ఫంక్షన్ హాళ్లలో జరిగిన వీడ్కోలు కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని, వారిని సత్కరించారు. విజయశ్రీ ఉద్యోగ విరమణ సభలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కందిమళ్ళ జయమ్మ, అసిస్టెంట్ సంస్థ డైరెక్టర్ జాష్టి రంగారావు, దండా బ్రహ్మానందం, తేళ్ల సుబ్బారావు, బెజవాడ వెంకటరావు, ముత్తవరపు సురేష్, డాక్టర్ కందిమళ్ళ సాంబశివరావు పాల్గొన్నారు. సుజాత ఉద్యోగ విరమణ సభలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, తేళ్ల సుబ్బారావు, మైలవరపు శివానంద కుమార్, బైరా దిలీప్ పాల్గొన్నారు.

గుండెపోటుతో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మృతి

చిలకలూరిపేట, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎస్‌కేకేఎస్‌సీవీఎస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మదమంచి వెంకటేశ్వరరావు (70) ఆదివారం సాయంత్రం గుండెపోటుతో పట్టణంలోని పండరీపురంలోని స్వగృహంలో మృతిచెందారు. ఆయన మృతికి కళాశాల యాజమాన్యం ప్రగాఢ సంతాపం ప్రకటించింది.


లక్ష్మీగణపతి హోమం నిర్వహిస్తున్న భక్తులు


నృత్యం చేస్తున్న అన్నపూర్ణ కోలాట బృందం


వినుకొండ తూర్పు బజారులో మహిళల కోలాటం


కారుమంచిలో ఆకట్టుకున్న భరతనాట్యం ప్రదర్శన


అన్నదానాన్ని ప్రారంభిస్తున్న చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

బైబై గణేశా..!

● 5వ రోజు భారీగా గణనాథుడి ప్రతిమల నిమజ్జనాలు
● కోలాహలంగా ఊరేగింపులు
● పోటా పోటీగా లడ్డూ వేలం

● నరసరావుపేట రూరల్: వినాయక చవితి పర్వదినం సందర్భంగా నరసరావుపేట మండలంలో ఆదివారం కోలాహలంగా నిమజ్జనానికి విగ్రహాలను తరలించారు. రూరల్ సీఐ రామకృష్ణ, రూరల్ ఎస్‌ఐ కిషోర్ పటిష్ట బందోబస్తు నిర్వహించారు. లింగంగుంట్ల గ్రామంలో వినాయక విగ్రహం వద్ద అత్యధికంగా లడ్డూ వేలం రూ.82 వేలకు గ్రామస్థుడు వెన్నం అంజిరెడ్డి కైవసం చేసుకున్నారు.

● నాదెండ్ల: మండలంలోని పలు గ్రామాల్లో వినాయక చవితి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. నాదెండ్ల, గణపవరం, సంక్రాంతిపాడు, సాతులూరు తదితర గ్రామాల్లో వినాయక విగ్రహాలను సమీపంలోని కాలువల్లో, వాగుల్లో నిమజ్జనం చేశారు. గణపవరం కోదండ రామస్వామి దేవాలయంలో 18 కేజీల లడ్డూని కాటా శ్రీనివాసరావు రూ.4 వేలకు, 15 కేజీల లడ్డూని రూ.18వేలకు బొంతు అనీల్ కుమార్ దక్కించుకున్నారు.


నాదెండ్లలో వినాయక విగ్రహం ఊరేగింపు


నిమజ్జనానికి తరలి వెళుతున్న యడ్లపాడు స్టేజి సెంటర్‌లోని గణనాథుడు

● బొల్లాపల్లి: మండలంలోని వెల్లటూరు, బొల్లాపల్లి, రేమిడిచర్ల తదితర గ్రామాల్లో ఆదివారం ఐదవ రోజు గణేష్ నిమజ్జనాలు ఘనంగా నిర్వహించారు. వెల్లటూరు కెనరా బ్యాంక్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన గణనాథుడి మండపంలో లడ్డూని రూ.1.80 లక్షలకు గ్రామానికి చెందిన తిరువీధి బ్రదర్స్ దక్కించుకున్నారు. వారిని ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఊరేగింపుగా నిమజ్జనానికి వినాయక విగ్రహాలను తరలించారు.

● నరసరావుపేట టౌన్: గణపతి పందిర్ల వద్ద కోలాట నృత్యాలతో అన్నపూర్ణ నృత్య బృందం ఆకట్టుకుంటోంది. ఉపాధ్యాయిని అన్నపూర్ణ.. ప్రవృత్తి పట్టణంలో పలువురికి కోలాట నృత్యంలో శిక్షణ ఇస్తోంది. వేడుకల సమయంలో తన బృందంతో ఉచితంగా ప్రదర్శనలిస్తూ ఆకట్టుకుంటోంది. ఆదివారం కూడా నృత్య ప్రదర్శనలతో ఆమె బృందం అలరించింది.

● రొంపిచర్ల: మండలంలోని వీరవట్నం గ్రామంలో శనివారం రాత్రి వినాయకుని మండపంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట చల్లా సుబ్బారావు, పల్లెల నాగిరెడ్డి, జాష్టి ప్రసాదు, చిరుమామిళ్ళ మల్లికార్జునరావు ఉన్నారు.

● వినుకొండ టౌన్: వినుకొండ పట్టణంలో వినాయక చవితి వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహిస్తున్నారు. తూర్పు బజారులో ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహం వద్ద మహిళల కోలాటం ఆకట్టుకుంది. ఫ్యాన్సీ సెంటర్‌లో పలు విగ్రహాలను వివిధ వస్తువులతో సుందరంగా అలంకరించారు. ఐదో రోజు వినాయకుని విగ్రహాల వద్ద లడ్డూ వేలం పాటలు నిర్వహించి, నిమజ్జన కార్యక్రమాలు పూర్తిచేశారు.


వినాయక నిమజ్జనంలో ట్రాక్టర్ నడుపుతున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

నరసరావుపేట టౌన్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): వినాయక విగ్రహాలను నిమజ్జనానికి ఆదివారం అధిక సంఖ్యలో తరలించారు. పట్టణంలోని ఎస్ఆర్‌టీ ప్రైడ్ అపార్టుమెంట్‌లోని వినాయక విగ్రహాన్ని ఇక్కుర్రు కాలువ వద్ద నిమజ్జనం చేశారు. ముందు పందిరిలో స్వామివారి పట్టు వస్త్రాలు, లడ్డూని వేలంలో పుసుకూరి వెంకటేశ్వర్లు రూ.7 వేలు, రూ.22 వేలకు దక్కించుకున్నారు. చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించి, బహుమతులు ప్రదానం చేశారు.

● కాగా పట్టణంలోని టెలిపోన్ ఎక్సేంజ్ వద్ద మహావీర గణపతి పందిరిలో లక్ష్మీ గణపతి హోమం నిర్వహించారు, ఉత్సవ కమిటీ కన్వీనర్ వనమా పవన్‌కుమార్, మహిళలు పాల్గొన్నారు.

● పాలపాడు రోడ్డులోని సాయి గ్రీన్ ఫీల్డ్ అపార్టుమెంట్ నుంచి వినాయకుడి విగ్రహాన్ని నిమజ్జనానికి తరలించారు. ఊరేగింపులో మహిళల కోలాట ప్రదర్శన ప్రత్యేక అకర్షణగా నిలిచింది.

అన్నదానాన్ని ప్రారంభించిన చీఫ్‌విప్ జీవీ

వినుకొండ టౌన్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): వినాయక నవరాత్రుల ఉత్సవాల్లో బాగంగా ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఆదివారం పట్టణంలోని పలు వినాయక మండపాలను సందర్శించారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు.

భూమాయపాలెం లడ్డూ రూ.2.83 లక్షలు

నూజెండ్ల, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): మండలంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఐదో రోజు ఉత్సాహ భరితంగా జరుపుకున్నారు. భూమాయపాలెం వినాయకుని మండపం వద్ద ఆదివారం జరిగిన వేలంలో గ్రామానికి చెందిన తెల్లప్రోలు రామారావు లడ్డూ ప్రసాదాన్ని రూ.2.83 లక్షలకు కైవసం చేసుకున్నారు. గుండ్లకమ్మ నది వద్ద వినాయకుని విగ్రహాల నిమజ్జన కార్యక్రమం కొనసాగుతోంది.

వినాయక నిమజ్జనంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట, ఆగస్టు31 (ఆంధ్రజ్యోతి): పురుషోత్తమపట్నంలో ఆదివారం జరిగిన వినాయకుడి నిమజ్జనం కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. ట్రాక్టర్ నడిపి స్వామిని నిమజ్జనానికి సాగనంపారు. పురుషోత్తమపట్నంలో ఒకే రోజు 33 గణేశ విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. తెలుగు యువత అధ్యక్షుడు గట్టినేని విజయ్ సాయి, బత్తినేని శ్రీనివాసరావు, తోట సత్యం, తేలప్రోలు రామ్మూర్తి, నాగబాబు, బైరా కోటేశ్వరరావు, కళ్యాణ్ పాల్గొన్నారు. పట్టణంలో 80కి పైగా వినాయకుని విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు.

● శావల్యాపురం: కారుమంచి గ్రామంలోని లైబ్రరీ సెంటర్‌లో గణేష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో 21వ వినాయక చవితి వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నారు. శనివారం రాత్రి కోటప్పకొండలోని నటరాజ నృత్య కళాశాల కళాకారులతో భరతనాట్యం ప్రదర్శించారు.

● యడ్లపాడు: వినాయకచవితి నిమజ్జన వేడుకల్లో నిర్వాహకులు, భక్తులు జాగరూకత కలిగి తగిన జాగ్రత్తలు పాటించాలని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. యడ్లపాడులోని పెద్ద బజారు స్టేజి సెంటర్‌లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడిని ఎమ్మెల్యే ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు దర్శించుకుని పూజలు నిర్వహించారు. స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు. యడ్లపాడు స్టేజి సెంటర్‌లో పెద్ద లడ్డూ రూ.1.01 లక్షలకు గ్రామస్థుడు ఆదినారాయణ, చిన్న లడ్డూని రూ.31వేలకు బత్తుల జగదీష్ దక్కించుకున్నారు. నాయుళ్ళ కమ్యూనిటీ హాలు వద్ద లడ్డూని గ్రామానికి చెందిన దాసరి తిరుమలేష్ రూ.1.03లక్షలకు దక్కించుకున్నారు.


లింగంగుంట్లలో లడ్డూ కైవసం చేసుకున్న అంజిరెడ్డి


బొల్లాపల్లిలో లడ్డూని దక్కించుకున్న తిరువీధి బ్రదర్స్


నూజెండ్లలో లడ్డూని కైవసం చేసుకున్న రామారావు కుటుంబ సభ్యులు


యడ్లపాడులో దక్కించుకున్న లడ్డూతో కల్లూరి ఆదినారాయణ

అక్రమ కేసుల విష సంస్కృతి మాది కాదు

● టీడీపీ నేత కొల్లి బ్రహ్మయ్య


మాట్లాడుతున్న కొల్లి బ్రహ్మయ్య

నరసరావుపేట రూరల్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): అధికారం అడ్డుపెట్టుకుని అక్రమ కేసులు బనాయించే విష సంస్కృతి తమది కాదని టీడీపీ సీనియర్ నాయకుడు కొల్లి బ్రహ్మయ్య అన్నారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. అధికారం అడ్డుపెట్టుకుని అక్రమ కేసులు పెట్టడం వైసీపీ సంస్కృతి అన్నారు. వైసీపీకి చెందిన ఈశ్వరరెడ్డిపై గత ప్రభుత్వంలోనే ఆరు కేసులు పెట్టిన విషయం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మరచిపోయి .. తమపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. నరసరావుపేట సబ్ జైల్లో ఉన్న వైసీపీ కార్యకర్తలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే తనను విమర్శించడం సరికాదన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు బండారుపల్లి విశ్వేశ్వరరావు, మక్కెన ఆంజనేయులు, పులుకూరి జగ్గయ్య పాల్గొన్నారు.

టీడీపీ చిలకలూరిపేట కమిటీల ఎన్నిక ఏకగ్రీవం

చిలకలూరిపేట, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): చిలకలూరిపేట నియోజకవర్గ టీడీపీ కమిటీల ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. నియోజకవర్గ తెలుగు మహిళా కమిటీ అధ్యక్షురాలిగా అద్దంకి అనిత బాయి, ప్రధాన కార్యదర్శిగా గుదే అంజలి, ఉపాధ్యక్షులుగా షేక్ షామిన, నంబూరి కణికరం, మొగిలి నాగలక్ష్మి ఎన్నికయ్యారు. నియోజకవర్గ తెలుగు యువత కమిటీ అధ్యక్షులుగా గట్టినేని విజయసాయి, ప్రధాన కార్యదర్శిగా గట్టుపల్లి మాణిక్యరావు, ఉపాధ్యక్షులుగా మద్దిబోయిన చంద్రశేఖర్, జి.కల్యాణ్, షేక్ అన్వర్ ఎన్నికయ్యారు. చిలకలూరిపేట మండల మైనార్టీ సెల్ కమిటీ అధ్యక్షుడిగా షేక్ నూర్ ఖాసీం సాహెబ్, ప్రధాన కార్యదర్శిగా షేక్ హస్సన్‌బాబును ఎన్నుకున్నారు. మండల ఎస్టీ విభాగం కమిటీ అధ్యక్షుడిగా కుంబా నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా దేవరకొండ శ్రీను ఎన్నికయ్యారు. నియోజకవర్గ క్రిస్టియన్ విభాగం కమిటీ అధ్యక్షుడిగా నూతక్కి పరమేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా కూరాకుల వందనం, పట్టణ క్రిస్టియన్ విభాగం కమిటీ అధ్యక్షుడిగా గుడిశ రాజారత్నం, ప్రధాన కార్యదర్శిగా చెరుకూరి చంద్రశేఖర్ ఎన్నికయ్యారు. నియోజకవర్గ అంగన్వాడీ విభాగం కమిటీ అధ్యక్షులుగా నల్లమోతు ఉదయలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా నిడమానూరి రామాంజమ్మ, ఉపాధ్యక్షులుగా వంజ సువార్త, కామినేని అనూష, కొమ్మనబోయిన రేణుక, పట్టణ అంగన్వాడీ విభాగం కమిటీ అధ్యక్షులుగా షేక్ పాతిమా, ప్రధాన కార్యదర్శిగా పాపబత్తిని ఈశ్వరి, ఉపాధ్యక్షులుగా బండారు మరియమ్మ, మూడవత్తు లక్ష్మీబాయిలను ఎన్నుకున్నారు.


పొట్లూరులో బందోబస్తును పరిశీలిస్తున్న అడిషనల్ ఎస్పీ సంతోష్

వినాయక నిమజ్జనంలో వివాదం

పొట్లూరు (శావల్యాపురం) ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): వినాయకుని విగ్రహం నిమజ్జన వేడుకల్లో వైసీపీ వర్గీయులు కవ్వింపు చర్యలకు పాల్పడడంతో స్వల్ప వివాదం చోటుచేసుకొంది. పొట్లూరు గ్రామంలోని రామాలయం దగ్గర టీడీపీ వర్గీయులు వినాయకుని విగ్రహాన్ని ఏర్పాటు చేయగా గ్రామంలోని వైఎస్సార్ బొమ్మ దగ్గర వైసీపీ వర్గీయులు వినాయకుని విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. శనివారం టీడీపీ వర్గీయుల లడ్డూ వేలం పాట నిర్వహించారు. గ్రామానికి చెందిన నన్నూరి పెదపేరయ్య రూ.66వేలకు దక్కించుకొన్నారు. తీన్‌మార్‌తో స్వామివారి లడ్డూను తీసుకొస్తుండగా.. వైసీపీకి చెందిన వ్యక్తి ఒకరిపై దుర్భాషలాడుతూ దాడి చేశాడు. దీంతో ఇరువర్గాల మధ్య కొంతసేపు ఉద్రిక్తత నెలకొంది. ఎస్‌ఐ లేళ్ల లోకేశ్వరరావు సిబ్బందితో గ్రామానికి చేరుకొని బందోబస్తు ఏర్పాటు చేశారు. అడిషనల్ ఎస్పీ సంతోష్ పొట్లూరుకు చేరుకొని వివాదంపై స్థానికులను ఆరా తీశారు. నిమజ్జనాలు ముగిసేదాక గ్రామంలో పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయాలని ఎస్‌ఐ లోకేశ్వరరావుకు సూచించారు. వైసీపీ వర్గీయులు ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం నిమజ్జనం ఆదివారం జరగనుండడంతో గ్రామంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అదనపు బలగాలతో బందోబస్తు కొనసాగించారు.


జాషువా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే చదలవాడ, మాజీ మంత్రి డొక్కా

జాషువా జిల్లాగా నామకరణం చేయాలి

● ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు

నరసరావుపేట టౌన్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): పల్నాడుకు గుర్రం జాషువా జిల్లాగా నామకరణం చేయడం చాలా అవసరమని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్‌లో పల్నాడు గుర్రం జాషువా జిల్లా సాధన సమితి, జిల్లా బలహీన వర్గాల ఐక్యవేదిక, బీసీ సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో పల్నాడు జిల్లాకు గుర్రం జాషువా పేరు పెట్టాలని రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ, మంత్రులు జంగా కృష్ణమూర్తి, డొక్కా మాణిక్య వరప్రసాదు జిల్లా పేరు మార్పునకు మద్దతు పలికారు. గుర్రం జాషువా ఆదర్శాలను ప్రచారం చేసి, ఆయన పేరును జిల్లాకు పెట్టేందుకు ప్రభుత్వాన్ని ఆకర్షించాలని సమితి నాయకులు పిలుపునిచ్చారు.

స్కాలర్‌షిప్‌లు విద్యార్థుల చదువుకు తోడ్పాటు

● ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు


స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అరవిందబాబు తదితరులు

నరసరావుపేట టౌన్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): స్కాలర్‌షిప్‌ల పంపిణీ ప్రతిభ గల విద్యార్థులు చదువుకునేందుకు తోడ్పడతాయని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని సీతారామస్వామి దేవస్థానం కల్యాణ మండపంలో ప్రతిభ కలిగిన పేద ఆర్యవైశ్య విద్యార్థులకు పెనుగొండ వెంకటేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, వాసవి మిత్ర మండలి, మహిళా మిత్ర మండలి సంయుక్త ఆధ్వర్యంలో స్కాలర్‌షిప్‌లు పంపిణీ కార్యక్రమం జరిగింది. విద్యార్థికి రూ.3 వేలు చొప్పున అందజేశారు. ముఖ్య అతిథి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ.. ఈ సేవా సంస్థలు గత 15 ఏళ్లుగా స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నాయన్నారు. ప్రభుత్వం కూడా ఇలాంటి సంస్థలకు మద్దతు ఇవ్వాలని పేర్కొన్నారు. బులియన్ మర్చంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కపలవాయి విజయకుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్త, ఊరా భాస్కరరావు, ఆర్యవైశ్య, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పాడి రైతుల సంక్షేమానికి సంగం డెయిరీ కృషి

● ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు


మహిళా రైతుకు బోనస్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

యడ్లపాడు, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): పాడి రైతుల సంక్షేమానికి ధూళిపాళ్ళ నరేంద్ర నాయకత్వంలోని సంగం డెయిరీ ఎంతగానో కృషిచేస్తోందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పేర్కొన్నారు. యడ్లపాడు పాల సేకరణ కేంద్రంలో జరిగిన బోనస్ పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర సంగం డెయిరీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి టర్నోవర్ రూ.2వేల కోట్లకు ధూళిపాళ్ల పెంచారన్నారు. డెయిరీ పల్నాడు జోనల్ మేనేజర్ కాట్రా నరేష్‌కుమార్ మాట్లాడుతూ యడ్లపాడు పాల సేకరణ కేంద్రంలో సభ్యులుగా ఉన్న 116మంది పాడి రైతులకు ఈ ఏడాది లీటరుకు రూ.12 చొప్పున రూ.7,84,201 బోనస్‌గా పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. డెయిరీ వాటాగా రూ.1,03 లక్షలు అందించగా, యడ్లపాడు పాల సేకరణ కేంద్రం మరో రూ.6,81,201 కలిపి రైతులకు అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పాడి రైతులకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి బోనస్ పంపిణీ చేశారు. డెయిరీ డైరెక్టర్ పావులూరి శ్రీనివాసరావు, పాల సేకరణ కేంద్రం అధ్యక్షుడు పోపూరి శివరామప్రసాద్, కార్యదర్శి కోటిరెడ్డి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.


నరసరావుపేట పట్టణంలో అధ్వానంగా ఉన్న చెత్త కుప్పలను చూపిస్తున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

నరసరావుపేటలో పారిశుధ్యం అధ్వానం

● డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

నరసరావుపేట రూరల్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేట పట్టణంలో పారిశుధ్యం అధ్వానంగా ఉందని.. ఊరంతా తాగి పడేసిన ఖాళీ మద్యం సీసాలే దర్శనమిస్తున్నాయని వైసీపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. గుడ్ మార్నింగ్ నరసరావుపేట కార్యక్రమంలో భాగంగా నగరంలోని పలు ప్రాంతాల్లో ఆయన ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ పట్టణంలోని స్టేషన్ రోడ్డు, రామిరెడ్డిపేట రెండో లైను, మూడో లైను, శృంగేరి శంకర మఠం లైను, పెద్ద చెరువులోని 25, 26 వార్డుల్లో పర్యటించినట్లు ఆయన చెప్పారు. స్థానిక స్టేషన్ రోడ్డు మొత్తం ఖాళీ మద్యం సీసాలతో నిండిపోయాయన్నారు. రామిరెడ్డిపేట సన్నిధి ఫంక్షన్ హాల్ వెనక వైపు మురుగు కాల్వలు పొంగిపొర్లుతున్నాయని, రెండు నెలల నుంచి ఫిర్యాదు చేసినా.. ఎవరూ పట్టించుకోవట్లేదని ఢిల్లీ ఎయిమ్స్ విశ్రాంత ఉద్యోగిని ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు. పట్టణంలోని మల్లమ్మ సెంటర్లో మూడు నెలల నుంచి ట్రాఫిక్ సిగ్నల్ పనిచేయడం లేదన్నారు. పారిశుధ్యం మెరుగునకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

తెలుగు తేజం అవార్డు అందుకున్న కమలారామ్

వినుకొండ టౌన్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ సంస్థ శ్రీశ్రీ కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు శ్రీమతి ఈశ్వరి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకమైన ' తెలుగుతేజం' పురస్కారం వినుకొండ జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు, రచయిత జి. కమలారామ్‌కు ప్రదానం చేసినట్లు ప్రతాప్ తెలిపారు. ఆదివారం నరసరావుపేటలో జరిగిన తెలుగు భాష సంబరాల్లో అవార్డును అందజేసినట్లు ఈశ్వరి తెలిపారు. సాహితీ, కళా రంగాల్లో సేవలు చేస్తున్న రచయితలకు ఈ అవార్డును ప్రకటించినట్లు శ్రీశ్రీ కళా వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి టి.పార్థసారథి తెలిపారు. జిల్లా అధ్యక్షురాలు శాంతి బాయి తదితరులు పాల్గొన్నారు.